అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 13 జూలై 2023 పేజీలు : 04

# జగనన్న సురక్షతో అర్హులకు మేలు

**- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



సర్టిఫికెట్లను అందచేస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

**పెద్దపప్పూరు, జూలై 12 ప్రభాతవార్త**

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అరు ్హలందరికి ఎంతో మేలు జరుగుతుందని, ప్రతి కుటుంబానికి రక్షగా నిలుస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ప్రజలకు అవసరమైన కులం, ఆదాయం, నివాసం, అడంగల్, పెన్షన్, రేషన్‌కార్డు, వితంతువు, కుటుంబసభ్యుల పేర్లు విభజన తదితర ధృవీకరణపత్రాలను ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా ఉచితంగా సులభతరంగా ఈ కార్య క్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం పెద్దపప్పూరులోని 2వ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్య క్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతోందన్నారు, మరోవైపు జగనన్న సురక్ష కార్యక్రమంలో కూడా అర్హులై వుండి ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే జగనన ్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇంతకు మునుపు ఏదైనా సర్టిఫికెట్లు కావాలంటే సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగేవారని ప్రస్తుతం సచివాలయ వాలంటీర్లే ఇళ్ల వద్దకే వచ్చి సర్టిఫికెట్లను ఉచితంగా అందచేయడం జరుగుతోందన్నారు. దరఖాస్తుదారులకు కొన్ని గంటల వ్యవధిలోనే ప్రత్యేక క్యాంపుల ద్వారా గ్రామంలో 11 రకాల ప్రభుత్వ సేవలు అందచేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సదవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే ఏదైనా సమస్యను చెప్పేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత సమస్యల పరిష్కారానికై 1902 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చని తద్వారా కూడా సమస్యల పరిష్కారం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం గ్రామంలో అర్హులై మిగిలిపోయిన కుటుంబాలకు సంబంధించి 144 వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఓబులమ్మ, జెడ్‌పిసిఇఒ భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ లక్ష్మినాయక్, స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిడిఒ రామకృష్ణ, ఇన్‌చార్జ్ ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండానే జోరుగా ప్లాట్ల అమ్మకాలు

**అనుమతి లేకుండానే జోరుగా ప్లాట్ల అమ్మకాలు - పంచాయతీ ఆదాయానికి తూట్లు - పట్టించుకోని అధికారులు**



మండల కేంద్రంలో వేసిన వెంచర్

**విడపనకల్లు, జూలై 12 ప్రభాతవార్త**

మండల పరిధిలో భూమి ధరలకు రెక్కొలొచ్చాయి. అన్ని ప్రాంతాల్లో ప్లాట్ల పేరుతో స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇదే అదనుగా గ్రామాల్లో అక్రమ లేఅవుట్లు పెద్దసంఖ్యలో వెలుస్తున్నాయి. పొలాలు ప్లాట్లుగా మారాలంటే పంచాయతీ అనుమతి తప్పనిసరి. కొత్త వెంచర్లు ఏర్పాటు చేయాలంటే పంచాయతీకి స్థలం ఇవ్వడంతో పాటు 40 అడుగుల రహదారులు వేయాలి. కాలనీ ఏర్పాటైతే పంచాయతీకి ఇచ్చిన స్థలంలో పార్కు, బడి, గుడి వంటివి నిర్మించాలి. అప్పుడే పంచాయతీ ఆ స్థలాలకు అనుమతి ఇస్తుంది. అలాకాకుండా అనధికారికంగా వెంచర్లు ప్లాట్లు విక్రయించేస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేయాల్సి న పాలకవర్గాలు, కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా పంచాయతీలు భారీగా ఆదాయం కోల్పోవడంతో పాటు కొనుగోలుదారులు నష్టపోతున్నారు. స్థిరాస్తి దందా పట్టణాల నుండి పల్లెలకు సైతం విస్తరించింది. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఎక్కడపడితే అక్కడ పచ్చని పొలాలను సైతం ప్లాట్లుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారు. జాతీయ రహదారికి పక్కనే వున్న పంట పొలాలను కొందరు స్థిరాస్తి వ్యాపారులు ప్లాట్లుగా వేసి విక్రయిస్తున్నారు. ప్లాట్లకు మంచి ధర పలుకుతోంది. ప్రధాన రహదారి వెంబడి సెంటు స్థలం 5 లక్షల నుండి 9 లక్షల రూపాయల వరకు ధర పలుకుతోంది. ఇంకా కొంచెం లోపలకు వెళితే సెంటు ప్రారంభ ధరనే 3 లక్షలు పలుకుతుండడంతో వ్యాపారులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. మండలంలో మాళాపురం, గడేకల్లు, డోనేకల్లు, హాంచనహాల్, వేల్పుమడుగు, విడపనకల్లు పంచాయతీ గ్రామాల్లో వెంచర్ల స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతున్న తమకేమి పట్టనట్లు మా దృష్టికి రాలేదంటూ అధికారులు బుకాయిస్తున్నారు. అనధికారికంగా లోపాయికారీ వ్యవహారాలు లోలోపల సాగుతున్నట్లు వెంచర్లు కొన్న వినియోగదారులు చర్చించుకుంటున్నారు. వేల్పుమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్ వేసి భారీ స్థాయిలో ప్లాట్ల అమ్మకాలు సాగుతున్న ఏ ఒక్క అధికారి అటువైపు చూడకపోవడం గమనార్హం. పంచాయతీల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన వెంచర్లు కొన్న కొనుగోలుదారులు ఆ స్థలంలో ఇళ్లు నిర్మించుకోవాలంటే వారికి అదనపు భారం పడుతోందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు లేఅవుట్ వేయాలంటే వ్యవసాయ భూమిని వ్యవసాయేతరంగా మార్చాలి. రెవెన్యూశాఖ నుండి నాలా అనుమతి పొందాలి. పంచాయతీ తీర్మానం చేయాలి, వెంచర్లలో తారురోడ్డు, వీధిదీపాలు, నీటి ట్యాంకులు, మురుగుకాలువలు, పార్కు వసతులు కల్పించాలి . పది శాతం స్థలం పంచాయతీకి రిజిస్ట్రేషన్ రోడ్డు భవనాలశాఖ, రెవెన్యూ, వంటి శాఖల నుండి నిరభ్యంతర పత్రాలు పొందాల్సి వుంది. అయితే ఇవేవి పొందకుండా దర్జాగా ప్లాట్ల అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ సమస్యపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూద్దాం.

**తహశీల్దార్ వివరణ :**

ఈ విషయంపై తహశీల్దార్ ఈరమ్మను వివరణ కోరగా వెంచర్లకు కన్వర్షన్ వుండాలి, కన్వర్షన్ కాకుండా అక్రమంగా వెంచర్ వేసిన వాటిని గుర్తించి అలాంటి వారికి నోటీసులు జారీ చేస్తాం. నోటీసులకు స్పందించకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.

# భూస్వాములు, పెత్తందార్ల గుండెల్లో గుబులు పుట్టించిన పోరాట యోధుడు

**- కామ్రేడ్ వెంగము నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్**



నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

**అనంతపురం, జూలై 12 ప్రభాతవార్త బ్యూరో**

భూ స్వాములు, పెత్తందార్ల నిరంకుశత్వం, ఫ్యాక్షనిజం, రౌడీ ఇజంపై అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ వెంగమనాయుడు జీవితం భవిష్యత్ తరాల కమ్యునిస్టులకు ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని సిపిఐ ప్రదాన కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ దివంగత నేత కామ్రేడ్ వెంగమనాయుడు 26వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కామ్రేడ్ వెంగమ నాయుడు తనయుడు ప్రముఖ న్యాయవాధి అజయ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కామ్రేడ్ వెంగమనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ దివంగత నేత కామ్రేడ్ వెంగమనాయుడు 20 ఏళ్ల సుదీర్ఘ కాలం అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శిగా పని చేశారని గుర్తుకు తెచ్చారు. కామ్రేడ్ వెంగమనాయుడు పేద ప్రజల పక్షాన భూ పోరాటానికి నాయకత్వం వహించిన గొప్ప నాయకుడన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేసిన ఆదర్శవంతమైన నాయకుడన్నారు. తాడిపత్రి ఇతర ఫ్యాక్షన్ ప్రాంతాల్లో కమ్యునిస్టు పార్టీని భుజస్కందాపై వేసుకుని చివరివరకు పోరాటాలు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు రమణ, అల్లిపీరా, గిరిజన సమాఖ్యరాష్ట్ర అధ్యక్షుడు రామాంజినేయులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కుళ్లాయిస్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఆనంద్, సంతోష్‌కుమార్, నాయకులు బంగారు బాషా, ఏళ్లుట్ల నారాయణస్వామి, గాదిలింగ, కృష్ణుడు, రమణయ్య, కృష్ణానాయక్, ఎపి మహిళా సమాఖ్య జానకి, భాగ్యమ్మ, సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి ప్రణాళికలతోనే అభివృద్ధి

**- ప్రత్యామ్నాయ నమూనాగా కేరళ - ముఖాముఖిలో సీపీఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి**



ముఖాముఖిలో సీపీఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ. బేబి

**అనంతపురం, జూలై 12 ప్రభాతవార్త బ్యూరో**

ప్రజల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయి నుంచి ప్రణాళికలు రూపొందించడం, వాటి అమలు చేయడంతోనే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.బేబి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని డిపిసి సమావేశం హాల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కేరళ ప్రభుత్వ నమూనా అన్న అంశంపై ముఖాముఖి కార్యక్రమం జరిగింది. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మేధావులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ముందు నుంచి అనుసరిస్తున్న ప్రత్యామ్నాయ విధానాలను గురించి వివరించారు. భారతదేశం పెట్టుబడిదారి దేశంగా ఉందని చెప్పారు. ఆ పరిమితులకు లోబడే ప్రజలకు ఏ మేరకు ప్రత్యామ్నాయం విధానాలు అవలంబించడం ద్వారా ప్రజలకు మేలు చేకూర్చవచ్చునో ఆలోచించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగానే పున:పంపిణీని ప్రజలకు అందే విధంగా అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా కార్మికుల వేతనాలు ఇక్కడ ఎక్కువగా ఉటున్నాయని గుర్తు చేశారు. అదే విధంగా సామాజిక భద్రత విషయంలోనూ చర్యలు చేపడుతోందన్నారు.

కేరళ రాష్ట్రంలో 85 లక్షల కుటుంబాలుంటే 65 లక్షల కుటుంబాలకు సామాజిక పింఛను సౌకర్యం కల్పిస్తోందన్నారు. ఇక అభివృద్ధికి సంబంధించి కూడా క్షేత్రస్థాయి నుంచి అంటే పల్లె స్థాయిలోనే ప్రణాళికను రూపొందించడం జరుగుతోందన్నారు. పంచాయితీ పరిధిలోనే ఆ గ్రామానికి ఏమి కావాలో నిర్ణయించిపైకి పంపిస్తారన్నారు. అందుకు అనుగుణంగానిధుల కేటాయింపులు జరుగుతాయన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రణాళిక సంఘమే లేకుండా చేసిందని పేర్కొన్నారు. ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రం ప్రణాళిక మండళ్లు ఇప్పటికీ ఉన్నాయన్నారు. దానికి ఆర్థిక నిపుణులు వైస్ ఛైర్మన్‌గా ఉండి రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడం జరుగుతోందని వివరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో 35 నుంచి 40 శాతం వరకు స్థానిక సంస్థలకే నేరుగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రణాళికలన్నివిపై నుంచి జరగబోవన్నారు. దేశంలో విద్యకు సరైన ప్రాధాన్యత ఉండటం లేదని విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీ ఆనుకునివున్న హర్యానా రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగానున్నాయని ఒక పత్రిక కథనమిచ్చిందని గుర్తు చేశారు. అదే కేరళలో ఈ కాలంలో కొత్తగా ఏడు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరారని తెలిపారు. ఆంగ్ల విద్య కోసం ప్రత్యేకంగా ఆరు వేల మంది ఉపాధ్యాయులను భర్తీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వరంగ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన పేపరు మిల్లు, విమానాశ్రయాలను ప్రైవేట్‌కు అప్పగించే ప్రయత్నం కేంద్రం చేస్తే, వాటిని రాష్ట్ర ప్రభుత్వం టేక్ ఓవర్ చేసి అభివృద్ధి బాటలో పయనింపచేస్తోందని గుర్తు చేశారు. కేరళ రాష్ట్రంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎక్కువనే చెప్పారు. ప్రధానంగా యువత కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలు అమోఘమన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే క్షేత్రస్థాయి నుంచి ప్రణాళికలు, విద్య, ఆరోగ్య తదితర అంశాలపై ప్రభుత్వాలు ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉందన్నారు. భూ పంపిణీని చేపట్టాల్సి ఉందన్నారు. కేరళలో ముందు నుంచి వస్తున్న వామపక్ష ప్రభుత్వాలు వీటి అమలుకు అన్ని రకాల చర్యలు తీసుకుటూ ముందుకు పోతుండటంతోనే మానవాభివృద్ధి సూచికల్లోనూ కేరళ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, సావిత్రి, నగర కార్యదర్శి వి.రామిరెడ్డితో మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, ఎస్ఎం.బాషా తదితరులు పురప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి**

# జగనన్న గడప గడప కార్యక్రమం

**- ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి**



గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**అమరాపురం, జూలై 12,ప్రభాతవార్త**

రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్ని విధాల అభివృద్ధి చెందలనే లక్ష్యంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రరంభించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు.మండల కేంద్రంమైన అమరాపురం నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం కురుబ వీధీ,బసవన్న వీధిలలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు వక్కలిక కార్పోరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.అమరాపురంలోని బసవన్న దేవాలయ ప్రాంతంలో ఉన్న కురుబ వీదిలో డ్రైనేజి వ్యవస్థ సంక్రమంగా లేని కారణంగా మురికి నీరు నిలువ అవుతున్నాయని దుర్వాసను భరించలేమని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోచ్చారు.అక్కడి పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే స్పందించి స్థానిక గ్రామ కార్యధర్శి భాస్కర్‌కు మురికి నీరు నిలువ ఉండకుండ చర్చలు తీసుకోని తక్షణం ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు.అదేవిధంగా ఇంటిని నిర్మాణం చేసుకోన్న బిల్లులు రాలేదని,క్రోత్త ఇళ్ల మంజూరు చేయాలని కోందరు మహిళలు ఫంచన్లు రాలేదని అదేవింధంగా వివిధ సమ్యలపై ఎమ్మెల్యేకు వినతి అందించారు.ప్రజల సమస్యలు పరష్కరించే దిశగా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగునంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి పిలుపు నిచ్చారు.అదేవిధంగా ప్రజలకు ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పేట్టి చేయుతను అందిస్తున్నారాని,వచ్చే ఎన్నకల్లో అండగా నిలవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరల ఆశార్వదించాని ఆయన కోరారు.ప్రజలకు అన్ని విధాల సేవ చేస్తున్న జగన్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం నందు ఎంపిటిఓ మునిస్వామి,జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి, రంజిత్‌కుమార్,సిఎసిఎస్ అధ్యక్షులు చిక్కన్న,రాజశేఖర్,ఎంపిటిసి నాగభూషన్,వైకాపా నాయకులు త్రిలోక్‌నాథ్,సిద్దప్ప,నారాయణ,జె.కె.మూర్తి,లాయర్ సురేష్,డైరెక్టర్లు చిక్కన్న,శివకుమార్, ఆగ్రహరం రాజు,శ్రీనివాసరెడ్డి, కెంచప్ప,డిలర్లు, శివకుమార్, మంజు,ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, ప్రసాద్,తిప్పేస్వామి,ఉదుగూరు శివ,అంబరీష్ బాబు,సురేష్, గాదిరప్ప, గ్రామ కార్యదర్శి భాస్కర్, ఉషా విఆర్వోఓ కీర్తిరాజు, వెలుగు సిసి కన్నప్పలతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేకపోతున్నారు



ఎమ్మెల్యే సిద్దారెడ్డిని పూలమాలలతో సత్కరిస్తున్న గ్రామ ప్రజలు

**తనకల్లు, జూలై 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని తనకల్లు-1 గ్రామ సచివాలయం పరిధిలోని తనకల్లు టౌన్ నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి 193వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి వారి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తనకల్లు -1 గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆనాడు తన సుధీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అధికారంలో వచ్చిన తర్వాత గడిచిన నాలుగు సంవత్సరాల కాలవ్యవధిలో 98.55 శాతం పైచిలుకు హామీలను అమలుపరిచారన్నారు. లబ్ధిదారుడి కులం, మతం, వర్గం, పార్టీ అని తేడా చూడాకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే చేరవేయడం జరుగుతున్నదన్నారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి సచివాలయ వ్యవల ద్వారా ప్రభుత ్వ పాలనను ప్రజల వద్దకు చేరవేశారన్నారు. గతంలో కుల,ఆదాయ పత్రాలు పొందాలంటే రోజుల తరబడి మండల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ ఇంటి వద్దకే సేవలను అందజేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న పాలన యావత్ దేశం మొత్తం చూసే విధంగా ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి పథంలో నిడిపిస్తున్నారన్నారు. ప్రజల కొసం శ్రమిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి రాబోవు రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు చూసి ఓర్వలేక బురదజల్లే ప్రయత్నాలు చేసు_న్నారనీ కానీ వాళ్ళకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

# పవన్‌కళ్యాణ్ ప్రశ్నకు సమాధానం చెప్పలేని ప్రభుత్వం

- మహిళా కమిషన్‌ను అడ్డుపెట్టుకొని నోటీసులా..
- మహిళా వాలెంటీర్లను పావులుగా వాడుకుంటున్న వైసీపీ..
- జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టిసి.వరుణ్



మాట్లాడుతున్న టి.సి.వరణ్

అనంతపురం అర్బన్, జులై 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలు కాలంలో 29 వేల మంది పైచిలుకు మహిళలు మిస్సింగ్ అయ్యారని జనసేన అధ్యక్షులుపవన్‌కళాయణ్ రాష్ట్రంలోనే శాంతి భద్రతల లోపాలను ప్రశ్నిస్తే పోలీస్‌శాఖ వారు సమాధానం చెప్పాలి కానీ.. మహిళ కమిషన్ చైర్మన్ నోటీసులు ఇవ్వడం ఏమిటని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టిసి వరుణ్ ప్రశ్నించారు. బుధవారం జనసేన జయభేరి కార్యక్రమంలో టిసి వరుణ్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతి వ్యవస్థలో మంచి చెడు అన్నవి రెండు ఉంటాయి. వాలెంటరీ వ్యవస్థలో కొందరు చేసిన దుర్మార్గాలు గుర్తు లేవా అన్నారు. దళిత మహిళ యువతులపై అత్యాచారాలు చేసిన వాలెంటీర్లు లేరా.. పెన్షన్ సొమ్ముతో ఉడాయించిన వాలెంటీర్లు లేరా.. ఎర్రచందనం రవాణా చేసిన వాలెంటీర్లు లేరా.. అక్రమ మద్యం విక్రయించిన వాలెంటీర్లు లేరా.. సింగనమల మండలంలో ముగ్గురు వాలెంటీర్లు ఓ బాలికను ఎత్తుకెళ్లిన సంఘటనలో ఫోక్సో కేసు నమోదు కాలేదా అని ప్రశ్నించారు. మహిళ వాలెంటీర్లను మేము పేరు పెట్టి ఎక్కడ కింపరచలేదు. వాలెంటీర్ల పట్ల ప్రభుత్వానికి అంత చిత్తశుద్ది ఉంటే ఎందుకు వారి అర్హతకు తగ్గ ఉద్యోగాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మహిళ లోకంలో పవన్‌కళ్యాణ్‌పై ఉన్న అమితమైన ప్రేమాభిమానాన్ని చూసి జీర్ణించుకోలేకనే ఏ సంబంధం లేకపోయినా మహిళ వాలెంటీర్లను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైసిపి ఎన్ని కుయుక్తులు పన్నిన ఎన్ని క ఉట్రలు చేసిన చివరికి తలకిందలుగా నడిచిన జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వారాహి విజయయాత్రను ఆపలేరని టిసి.వరుణ్ పునరుద్ఘాటించారు.

# సత్కార అభినందన సభ



బాలాజీ హాస్టల్ నిర్వహకులు వై.సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 12 ప్రభాతవార్త

అనంతపురం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాక్ బృందం సందర్శించే క్రమంలో కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.గురుమోహన్ గత వారము రోజుల నుంచి ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ ద్వారా కళాశాల ప్రాంగణములో పేరుకుపోయిన చెత్త, చెదారం, తీసివేసి పరిశ్రమము చేయుచున్నారు. వీరికి (ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్‌కు) మధ్యాహ్నన భోజనము కూడా ఏర్పాటు చేశారు. ఈ వారం రోజులు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేసిన బాలాజీ హాస్టల్ నిర్వహకులు వై.సుధాకర్‌రెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి ఎన్ఎస్ఎస్ వాలెంటీర్ల సభను ఏర్పాటు చేసి, వారి సమక్షంలో శాలువాతో సత్కరించి అభినందించారు. వై.సుధాకర్‌రెడ్డి లాంటి యువకులు కళాశాల అభ్యున్నతికి, సమాజానికి తోడ్పడాలని సూచించారు. అదే విధంగా ఎన్ఎస్ఎస్ యూనిట్‌కు 8వేల రూపాయల వంట పాత్రలను అందజేసిన కామర్స్ అధ్యాపకురాలు సుమంగళిని కూడా ప్రిన్సిపాల్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి కామర్స్ ఉపన్యాసక బృందం ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లకు తగు సూచనలు ఇచ్చినందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్‌కు ఆఫీసర్ గురుమోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మానవ జీవిత గమ్యానికి కంటిచూపే మార్గాన్ని చూపిస్తుంది

- లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మెన్ డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు



కంటిచూపు పరీక్షిస్తున్న చేస్తున్న డాక్టర్ అను.



కంటి పరీక్షలను చేయించుకునేందుకు బారులుదీరిన ప్రజలు.

పామిడి, జులై 12 ప్రభాతవార్త

మానవ జీవిత గమ్యానికి కంటిచూపు మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల ప్రతిఒక్కరూ కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా చైర్మెన్, ప్రభుత్వ అయూస్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పిలుపునిచ్చారు.

పట్టణంలోని శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం నందు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ ముందుకెళ్తుందని తెలిపారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుంటూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో బాగస్వాముల కావాలని కోరారు. కంటిచూపు బాగుంటేనే అందరూ వారి వారి పనులను విజయవంతంగా చేసుకోగలరని చూపు లేకుంటే జీవితం అంధకారమే అని అన్నారు. అనంతరం శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ అణు కంటిచూపు మందగించిన 425 మందికి పరీక్షలను నిర్వహించి అందులో 163 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలతో శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది.

ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, స్థానిక అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, ఉపాధ్యక్షులు జయరామ్‌రావు, కార్యదర్శి రఘువీర్‌రావు, ప్రచార కార ్యదర్శి రోషన్‌జమీర్, కోశాధికారి షేక్షావలి, మెంబర్‌షిప్ చైర్‌పర్సన్ డాక్టర్ మహబూబ్‌బాషా, డైరెక్టర్లు శ్రీధర్, ఖాజావలి, ముందే షేక్షావలి, సుహాన్, సాయికిరణ్, శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ శివ తదితరులు పాల్గొనా ్నరు.

# అంగన్వాడి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలిగా దలవాయి రమాదేవి

- అంగన్‌వాడీ నియోజకవర్గ అధ్యక్షురాలుగా సుజాతమ్మ



ప్రభాకర్‌చౌదరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జులై 12 ప్రభాతవార్త

అంగన్‌వాడీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలుగా దళవాయి రమాదేవి, అంగన్‌వాడీ నియోజకవర్గ అధ్యక్షురాలుగా సుజాతమ్మనునియమిస్తూ అర్బన్ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. అంగన్‌వాడీల పటిష్టతకు తెలుగుదేశంపార్టీ కృషి చేసిందని, పార్టీ అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ వర్కర్ల జీవితాలు పెంచడానికి కృషి చేస్తామన్నారు. దళవాయి మహేశ్వరి, సుజాతమ్మ మాట్లాడుతూ.. అంగన్ వాడీల సమస్యలుపరిష్కరించడానికి కృషి చేస్తామని, తమను నియమించిన అర్బన్ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్‌చౌదరి కృతజ్ఞతలు తెలిపారు.

# గాయపడిన కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి



టీడీపీనేతలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, జులై 12 ప్రభాతవార్త

తాడిపత్రిలో వైసీపీ గుండాల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పరామర్శించారు. బుధవారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాడిపత్రి టిడిపి సీనియర్ నాయకులు చింబిలి వెంకటరమణతోపాటు కార్యకర్తలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చరవానితో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. చౌదరి వెంట అర్బన్ టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# 12వ పిఆర్‌సి కమీషన్‌ని ఏర్పాటుపై హర్షం

అనంతపురం న్యూటౌన్, జులై 12 ప్రభాతవార్త



కె.ఓబులపతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు మేలు కోరి, వారి ప్రయోజనం కోసం 12వ పిఆర్‌సి కమిషన్‌ని ఏర్పాటు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌టిఎఫ్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబులపతి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ చైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి మన్‌మోహన్ సింగ్‌ని నియిమించారని, వీరు ఉద్యోగ ఉపాధ్యాయులు వేతన సవరణపై నివేదికను రూపొందించ నున్నారని తెలిపారు. బుధవారం క్యాబినెట్‌లో ఈ నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ వైఎస్.టీచర్స్ ఫెడరేషన్ సంఘం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించమంటే ఇంత నిర్లక్ష్యమా..?

- ఎమ్మెల్యే ప్రైవేట్ సైన్యంతో బెదిరిస్తున్నారు : సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జులై 12 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు ప రిష్కరించాలని కోరితే నిర్లక్ష్యంగా వెళ్లిపోవడం బాశ్యం కాదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండి పడ్డారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఆవరణంలో శింగనమల శాసనసభ్యులు జొన్నలగడ్డ పద్మావతిని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సాకే హరి కోరితే తమకేమీ పట్టదన్నట్లుగా మేము చేసిందే వేదం, శాసనం ఏవురు మాట్లాడకూడదని అహం ప్రదర్శించడంతో ఎమ్మెల్యే జేఏసి నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది. సీఐ అస్రార్ బాషా, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. గౌరవంగా ఎమ్మెల్యేకి బుక్కరాయ సముద్రం తహశీల్దారు ప్రజలకు అందుబాటులో ఉండరు, ఫోన్లు ఎత్తడం లేదు సామాన్యులకు ఇబ్బందిగా ఉందని మీరు న్యాయం చేయాలని కోరాము. ఎమ్మెల్యే మమ్మల్ని విచిత్రంగా మాట్లాడుతారని విసుగించుకోవడం బాధగా ఉందన్నారు. రేపు ఎన్నికలప్పుడు కూడా మేము మీకు విచిత్రంగా కనిపిస్తామా అని ప్రశ్నిస్తే ఏకంగా ప్రైవేట్ సైన్యంతో బెదిరించారని వాపోయారు. అంబేద్కర్ వారసులు ఇక్కడ భయపడేది లేదన్నారు. ప్రజా ప్రతినిధిగా మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెసి నాయకులు రేకులకుంట రామాంజినేయులు, నారాయణస్వామి, రామకృష్ణ, లక్ష్మయ్య, ప్రతాప్, రాజన్న, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# అనంతపురం క్లబ్ సెక్రెటరీ పి.కేశవరెడ్డికి ఘన స్వాగతం



అనంతపురం క్లబ్ సెక్రెటరీ పి.కేశవరెడ్డికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 12 ప్రభాతవార్త

పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారతి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సుగుమంచి సురేష్‌బాబు, జి.శ్రీరాములు, ఆదినారాయణ, సూర్యనారాయణరెడ్డి, నరసింహులు, శేషాద్రి డా.విజయరామయ్యలు కలిసి అనంతపురం క్లబ్ సెక్రెటరీ పి.కేశవరెడ్డి స్వదేశానికి వచ్చిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆఅధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ.. దాదాపు రెండు నెలలుగా విదేశాలకు వె ళ్లి వచ్చిన కేశవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశామన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ ఘంటశాల సంగీత విభావరి సంస్థ నిర్వహిస్తున్న పలు సంగీత విభావరి కార్యక్రమాలకు క్లబ్‌ను ఇచ్చి సహకరిస్తున్నందుకు సెక్రెటరీ కేశవరెడ్డిని, క్లబ్ పాలక వర్గంకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మహాశక్తిని విజయవంతం చేయండి

- తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజశ్విని

అనంతపురం అర్బన్, జులై 12 ప్రభాతవార్త

ఈ నెల 14న మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగు మహిళ రాష్ట్ర కమిఈ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు వంగల పూడి అనిత అధ్యక్షతన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగాప్రతిష్టాత్మకంగా మహ్హాశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కావున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజశ్విని పిలుపునిచ్చారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో తేజశ్విని మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర పార్లమెంట్ నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి తెలుగు మహిళా కమిటీ సభ్యులందరూ కలిసి పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరుకావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

- ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత



సమావేశంలో మాట్లాడుతున్న ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ, జులై 12 ప్రభాతవార్త

ఏడిసిసి బ్యాంకు పరిధిలో నిర్దేశించిన మేరకు రూ.2వేల కోట్ల వ్యాపార లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత సూచించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రదాన కార్యాలయంలో గురువారం నోడల్, సీనియర్ అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత మాట్లాడుతూ.. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వాణిజ్య బ్యాంకుకు ధీటుగా నాణ్యమైన మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. తమ పాలక వర్గం రైతులు, ఖాతాదారులకు వినూత్నమైన పథకాలు ప్రారంభించిందని గుర్తు చేశారు. వేతన డిపాజిట్ స్కీమ్‌లను ఖాతాదారులందరికీ తీసుకెళ్లాలని పేర్కొన్నారు. సమావేశంలో బ్యాంకుసీఈఓ రామ్‌ప్రసాద్, బిజిఎం సుఖ్‌దేవ్‌బాబులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

- సోషల్ వేల్ఫేర్ జేడీ మదుసూధన్‌రావు

అనంతపురం న్యూటౌన్, జులై 12 ప్రభాతవార్త



మాట్లాడుతున్న జేడీ మదుసూధన్‌రావు

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని అనంతపురం జిల్లా సోషల్ వేల్ఫేర్ జేడీ మదుసూధన్‌రావు వార్డెన్లను హెచ్చరించారు. మంగళవారం నగరంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో మధ్యాహ్నం జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ…తాను జిల్లాకు వచ్చినప్పటికీ నుంచి పలు హాస్టల్స్‌ను తనిఖీ చేయడం జరిగిందని, కొన్ని చోట్ల మెనూ పాటించడం లేదని, మరి కొన్ని చోట్ల మెనూ నాణ్యతగా లేదని గుర్తించానన్నారు. కొత్త మెనూ ఖచ్చితంగా పాటించాలని వచ్చినప్పటీ నుంచి చెబుతున్నప్పటికీ అక్కడక్కడ మెనూ అమలు చేయడం లేదన్నారు. నెలాఖరులోపు అన్ని హాస్టల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అప్పుడు ఎవ్వరైనా మెనూ పాటించలేదని, విధుల పట్ల నిర్లక్ష్యం చేసినట్లు తెలిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానన్నారు. కొత్త మెనూ అమలుకు కొంత కష్టమైనప్పటికీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా కొత్త మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టంగా తెలియజేశారు. వార్డెన్లకు ప్రతి సారి డ్యూటీని గుర్తు చేయాల్సిన పరిస్థితి వస్తుండటం ఏమి బాగలేదన్నారు. ఇక నుంచి విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఏఎస్‌డబ్ల్యూవో తరుచూ హాస్టల్స్‌ను తనిఖీలు చేసి మెనూ అమలు చేస్తున్నారా? లేదా? అని ఆరా తీసి, తర్వాత భోజన నాణ్యతను పరిశీంచాలన్నారు. త్వరలో జూమ్ యాప్ ద్వారా కాన్ఫరెన్స్ తీసుకుంటానని, వార్డెన్లు డ్యూటీలో ఉన్నారా? లేదా? అని విద్యార్థులతో కూడా మాట్లాడుతానన్నారు. త్వరలో కలెక్టర్, జెసి ఆధ్వర్యంలో హాస్టల్స్‌కు సరుకులు సరఫరా చేయడానికి టెండర్లు పిలుస్తామన్నారు. డైట్‌కి సంబంధించి బడ్జెట్ వచ్చిందని, వాటిని వెంటనే త్వరలో మంజూరు చేస్తామన్నారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో రామ్మోహన్, తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవో ఫక్కీరయ్య, ఏఎస్‌వో రాజేష్, క్లర్క్ ఫణీ, వార్డెన్లు పాల్గొన్నారు.

# చోరికేసులో నిందుతులు అరెస్టు



నిందుతులను చూపుతున్న పోలీసులు, స్వాదీనం చేసుకున్న వస్తువులు

బుక్కరాయసముద్రం జూలై 12 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ పరిదిలోని రెడ్డిపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయం ఈనెల 9వతేదిన దొంగతనం జరిగిన విషయంతెలిసిందే,అనంతపురం జిల్లా ఎస్‌పి ఆదేశాలమేరకు అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటశివారెడ్డి ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం సిఐ నాగార్జునరెడ్డి,ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో బుదవారం పోలీసుస్టేషన్ ల్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతు ప్రత్యేక టీమ్‌ఏర్పడి విచారణచేపట్టారు.12వతేదిన రాబడిన సమాచారం మేరకు బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని అనంతసాగర్ కాలని సమీపంలో ముగ్గురు ముద్దాయిలను పోలీసులు అరెస్టుచేశారు.ముద్దాయిల్లో షేక్ ఫయాజ్‌బాష వయసు(30),తండ్రి లేట్ మహబూబ్‌భాష,కేతిరెడ్డికాలని దర్మవరం టౌన్ ఇప్పటివరకు ఇతని పై 13 కేసుల్లో అరెస్టు కాబడినాడు,రెండవ నిందుతుడు షేక్ ఫారూక్ భాష,(21)తండ్రి లేట్ మహబూబ్‌బాష,కేతిరెడ్డి కాలని దర్మవరం టౌన్,ఇతని పై ఇప్పటివరకు 10 కేసుల్లో అరెస్టుకాబడినాడు,మూడవ ముద్దాయి దుంగావతి నాగేంద్ర (23)తండ్రి లేట్ గోపాల్ ఇందిరమ్మ కాలని దర్మవరం టౌన్ ఇతని పై ఇప్పటివరకు 6 కేసుల్లో అరెస్టు కాబడినాడు.వీరివద్ద నుండి అమ్మవారి ముఖచిత్రం ప్రతిమ,అమ్మవారి రెండు తాళిబొట్లు,అమ్మవారి చెవిరింగ్,3 మొబైల్ ఫోన్‌లు ఒక బజాజ్ కంపెనీ కి చెందిన పల్సర్ మోటర్ సైకిల్ వారి నుండి స్వాదీనం చేసుకొని నిందుతులను కోర్టుకు హాజరు పరిచారు.నిందుతులను పట్టుకున్న పోలీసులను ఎస్‌పి అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు ఏఎస్ఐ వేణు.శీను,గోపాల్,సురేంద్ర, మహబూబ్‌బాష, అనీల్,ప్రసాద్,ఇస్మ్మాయిల్,తదితిరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా కేంద్రం తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అదికారులు

బుక్కరాయసముద్రం జూలై 12 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వడియంపేట,రోటరీపురం గ్రామాల్లో బుదవారం రైతుభరోసాకేంద్రాలను విజిలెన్స్ అదికారి వెంకటరమణ ఆకస్మికంగా తనిఖి చేశారు.ఈ తనిఖీలో బాగంగా విత్తన పంపిణీ,ఎరువులు పంపిణి రికార్డులను పరిశీలించారు.అదేవిదంగా రైతుభరోసా కేంద్రలకు పంపిణీచేసిన వస్తువులను,పోస్టర్‌లను ఇతర సామాగ్రిని పరిశీలించారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతు రైతుభరోసా కేంద్రానికి వచ్చే రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాల గురించి వారికి అర్థమైయ్యే విదంగా తెలియజేయాలన్నారు.పంట పొలాలను పరిశీలించి వ్యవసాయ సూచనలు సలహాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి దామోదరమ్మ,మండల వ్యవసాయాదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, రైతుభరోసా కేంద్రం ఇన్‌చార్జులు శ్రీనివాసులు, జగన్‌మోహన్‌రెడ్డి,రైతులు తదితిరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు

ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాలి సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య.



జగనన్న సురక్ష పథకం గురించి తెలుపుతున్న సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య

అనంతపురం రూరల్, జూలై12ప్రభాతవార్త:

జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని కక్కలపల్లి సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య,పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమంపై కక్కలపల్లి సచివాలయంలో సర్పంచ్ అధ్యక్షతన బుధవారం సచివాలయ కన్వీనర్లు,గృహ సారధుల, సచివాలయ సిబ్బంది,వలంటర్లీతో సమావేశం నిర్వహించి జగనన్న సురక్ష పథకం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలు గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుకోవాలని సచివాలయ కన్వీనరలకు,గృహసారధులకు,సచివాలయ సిబ్బందికి,వలంటర్లీలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు, ఫలానా పదజకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని ఆదేశం జరుగుతుం దన్నారు. ఈ పథకంలో 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగా అందివడం జరుగుతుందన్నారు. ఈ పథకంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం జరుగుతుందని కావున ఈ పథకం గురించి ప్రజలందరు తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పెన్నోభిలేసు,ఉప సర్పంచ్ బండి రమేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు బయ్యప్ప,ఆర్ఓ ఓబిలేసు,వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న



రక్తదానం చేస్తున్న పీటర్ విజయ్

నార్పల రూరల్, జూలై 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న సునాలిని భర్త పీటర్ విజయ్ రక్తదాన శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని నాయక్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పీటర్ విజయ్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అనే సిద్ధాంతాన్ని పాటిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రమాదవశాత్తు రక్తం అవసరమైన ప్రతి ఒక్కరికి రక్తం అందిస్తామన్నారు. ఇప్పటి వరకు 88 మార్లు రక్తదానం చేస్తూ తన స్నేహితులతో రక్తదానం చేయిస్తూ పేద పిల్లలు, గర ్భవతులు, అనాధల ప్రాణాలను నిలబెట్టడంలో సంతోషం వుందన్నారు. నార్పల మండలంలో ఫ్రీజర్‌బాక్స్ అవసరమైన వారు 9059085030కు సంప్రదిస్తే వారికి ఉచితంగా పంపడం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

# వన మహోత్సవ వేడుకలు



వనమహోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

అనంతపురం కల్చరల్, జూలై 12 ప్రభాతవార్త

మొక్కల పెంపకం ద్వారానే ప్రకృతి సంరక్షణ సాధ్యమవుతుందని ఏజీఎం రమేష్ బాబు తెలిపారు. బుధవారం అనంతపురం ద్వారకానగర్ నారాయణ పాఠశాలలో వనమహోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యత తెలియజేశారు. చెట్ల సంరక్షణ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజియం రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ అస్మాఖాన్, ఏవో రవీంద్ర, శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ రుమన్, అకడమిక్ డీన్ శ్రీనివాసులు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 12,ప్రభాతవార్త

పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈ రోజు అనంతపురంలో ప్రారంభమైనాయి. రాష్ట్ర కార్యవర్గ సమావేశం వై.వెంకటూశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు,పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు యం.ఏ.గఫూర్ హాజరయ్యారు.13,14 తేదిలలో జరగబోయే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల ఎజెండా పోలవం నిర్వాసితుల సమస్య,విద్యుత్ ఛార్జీలు పెంపుదల ఉద్యమం కొనసాగింపు,రాయసీమ,ఉత్తరాంధ్ర వెనకబాటు సమస్యల గురించి చర్చించారు.

# డీటీటీసీ సిల్వర్ జూబ్లీ క్రికెట్ కప్-2023

- ఏడీసీఏ సెక్రటరీ కె.మధు ఆచారి

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 12,ప్రభాతవార్త



సెంచరీ సాధించిన విల్ గ్రీన్ వుడ్

అనంతపురం క్రీడా మైదానంలో డీటీడీసీ సిల్వర్ జూబ్లి క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు.న్యూజిలాండ్‌కు చెందిన విల్ గ్రీన్‌వుడ్ హట్ హాక్స్ తరుపున సెంచరీ సాధించారు.డీటీడీసీ మరియు హట్ హాక్స్ టిముల మద్య మ్యాచ్ జరిగింది. హట్ హాక్స్ టాస్ గెలచి బ్యాటింగ్ ఎంచుకుంది.46 ఓవర్లలో 10 వికెట్లు నష్టపోయి 283 పరుగులు చేశారు.విల్ గ్రీన్ వుడ్ 103 బంతుల్లో 113 పరుగుల సాధించాడు.అనంతరం డీటీడీసీ 38 ఓవర్లలో 10 వికెట్లు నష్టపోయి 262 పరుగులు మాత్రమే చేసింది,హల్ హాక్స్ 21 పరుగుల తేడాతో గెలచింది.


**CHANGE OF NAME**

I, MANISHA(Old Name) W/O RAMAVATH BALAJI, H.NO-9-1-113 A, PANDURANGA NAGAR,HINDUPUR, Shri Sathya Sai district., changing My Name FROM MANISHA (Old Name)TO **RAMAVATH MANISHA** (New Name), Henceforth I Am Being Called AS **RAMAVATH MANISHA** (New Name) FOR ALL purpose

**CHANGE OF NAME**

I, KOTAM DEEPA SREE(Old Name) W/O KOTAM Ravindra Nath Babu, H.NO-10-171, KPT Street, DHARMA VARAM, Shri Sathya Sai District., changing My Name FROM KOTAM DEEPA SREE(Old Name)TO **KOTAM DEEPASRI**(New Name), Henceforth I Am Being Called AS **KOTAM DEEPASRI** (New Name) FOR ALL purpose.

04ATP13_04ATP13.qxd 12-07-2023 PM 10:42 Page 1



## వివక్షతకు తావు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు

- ప్రజా సపమస్యలు పరిష్కరించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం
- ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి


దృవీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, జులై 12 ప్రభాతవార్త**

వివక్షతకు తావు లేకుండా అర్హులైన లబ్దిదారులు నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని నిజాంవలి కాలనీ, నానాదర్గా వార్డు సచివాలయం రూరల్ మండల పరిధిలోని ముత్యాలచెరువు గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగన్నన సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయాల పరిధిలో నెలకొన్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అందులో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరించి వారికి కావాల్సిన దృవీకరణ పత్రాలను అందజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ నజీమున్నీసా సాధిక్, ముత్యాలచెరువుసర్పంచు శుభలేక విశ్వనాథ్, వైకాపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం


ఎమ్మెల్యే శంకర నారాయణకు పూల వర్షం కురిపిస్తున్న అభిమానులు

**రొద్దం.జూలై 12,ప్రభాతవార్త:**

రొద్దం మండల పరిధిలోని నారానాగేపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణకు గ్రామ ప్రజలు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తు, ఎవరికైన ఇంకా సంక్షేమ పథకాలు అందకపోతే వారికి వెంటనే అందేవిధంగా చూడాలని వాలంటీర్లకు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమమే ద్వేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేస పేట్టి బడుగు బలహీల వర్గాల అభివృద్ధే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతుందన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన నారనాగేపల్లి కాజ్వే బ్రిడ్జ్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు, వైసీపీ ముఖ్య నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాలగుండ్ల,జడ్పి చైర్మన్ గిరిజమ్మ

## పెన్నానది రోడ్డు ప్రారంభోత్సవ సభలో విలేఖరులకు దక్కని గౌరవం

- ఎంపీ, ఎమ్మెల్యే కార్యక్రమాన్ని బహిష్కరించిన విలేఖరులు


సభలో మాట్లాడుతున్న గుంతకల్లు శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి.

**పామిడి, జులై 12 ప్రభాతవార్త**

పామిడి-కల్లూరు పెన్నానది రోడ్డు మరమ్మత్తులు పూర్తై బుధవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, గుంతకల్లు శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. రోడ్డు ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటైన సభలో కార్యక్రమానికి సంబందించి వార్త కవరేజ్‌కు వెళ్ళిన విలేఖరులకు అక్కడ చేదు అనుభవం ఎదురైంది. కనీసం కూర్చోవటానికి కుర్చీలు వేయకపోగా ఫోటోలు తీస్తున్న క్రమంలో ఆపార్టీకి చెందిన కార్యకర్తలు విలేఖరులను సైతం తోసివేస్తూ వారే ఎగబడి ఫోటోలు తీసుకోవటం కారణంగా విలేఖరులంతా కలిసి అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, గుంతకల్లు శాసన సభ్యులు వై.వెంకట్రామిరెడ్డి పాల్గొన్న ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరించారు. ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించకపోగా రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చాం.. వెళ్ళాం.. అన్నట్లు వ్యవహరించటం గమనించదగ్గ విషయం.

### వైసీపీలో మాటలకే పరిమితమైన సామాజిక న్యాయం..?

వైసీపీలో రెడ్డి సామాజిక వర్గానిదే పెత్తనం అన్నది మరోసారి రుజువైంది. పామిడి-కల్లూరు పెన్నానది రోడ్డు మరమ్మత్తులు పూర్తై అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, గుంతకల్లు శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమవ్వగా అక్కడ జరిగిన వేధికపై రెడ్డి సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇవ్వటం ఎస్సీ, ఎస్టీ, బిసి నాయకులకు కనీసం చోటు లభించకపోవటమే అందుకు నిదర్శనం అని ఆపార్టీ ఎస్సీ, ఎస్టీ, బిసి నాయకులు గుసగుసలాడుతుండటం కొసమెరుపు. అటు పార్టీలో ఇటు ప్రభుత్వంలో అన్నివర్గాలకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక న్యాయం పాటిస్తున్నామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రచారమాధ్యమాల్లో ప్రకటిస్తున్నప్పటికి ఆచరణలో చూపటం లేదనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పేరుకే అన్నివర్గాలకు ప్రాధాన్యతనిస్తున్నారని కానీ పెత్తనం మాత్రం రెడ్డి సామాజిక వర్గానిదే అన్నది జగమెరిగిన సత్యం. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనప్పటికీ సమావేశాల్లో మాత్రం ప్రజాప్రతినిధులు కాకున్నప్పటికీ రెడ్డి సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారినే వేదికలపైకి పిలుస్తున్నారని ఆపార్టీ వర్గాలు బహిరంగంగా వాఖ్యానిస్తుండటం గమనార్హం. స్థానికంగా నాయకుల మద్య గ్రూపు రాజకీయాలు అధికం కావటం వాటిని పెంచి పోషించే విధంగా కొందరు వ్యవహరిస్తూ వాటికి మరింత ఆజ్యం పోస్తున్నట్లు సమాచారం. వైసీపీ అన్నివర్గాల ప్రజలు ఓట్లు వేయటం ద్వారనే విజయం వరిస్తుందని కేవలం రెడ్డి సామాజిక వర్గం ఓట్లతోనే గెలుపు రాదని గుర్తించుకుని అధిష్టానవర్గం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనావుందని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే వైసీపీ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలంతా దూరమయ్యే ప్రమాదముందని పలువురి వాధన. మరి వైసీపీ అధినాయకత్వం, స్థానిక ఎమ్మెల్యే గుర్తించి పార్టీ, ప్రభుత్వం కార్యక్రమాల్లో అన్నివర్గాలకు ప్రాధాన్యతను ఇస్తారా.. లేక షరా మామూలే.. అంటూ వ్యవహరిస్తారా.. అన్నది వేచిచూడాల్సిందే.

## సుబ్బర చక్రపాణి మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జులై 12 ప్రభాతవార్త బ్యూరో**

ఆత్మకూరు మండలం కేంద్రంలో వైసీపీ నాయకులు సుబ్బరచక్రపాణి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సుబ్బర చక్రపాణి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు తనప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. చక్రపాణికుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యేహామీ ఇచ్చారు.

## జగనన్న సురక్ష ద్వారా అర్హులందరికి సర్టిఫికెట్లు పంపిణీ

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


సర్టిఫికెట్లను అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జూలై 12 ప్రభాతవార్త**

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికి సర్టిఫికెట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా జగనన్న సురక్ష ద్వారా అర్హులైన వారు దరఖాస్తులు చేసుకున్న సర్టిఫికెట్లను ఆయన లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మునివేలు, మున్సిపల్ కమీషనర్ రవి, 2వవార్డు కౌన్సిలర్, వైసిపి నాయకులు హీరాపురం ఫయాజ్‌బాష, పెద్దఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## కమిషనర్ లే ఔట్ల పరిశీలన


లేఔట్‌లో మాట్లాడుతున్న కమిషనర్ భాగ్యలక్ష్మి

**అనంతపురం, జులై 12 ప్రభాతవార్త**

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నగర కమిషనర్ భాగ్యలక్ష్మి ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఛాంబర్‌లో డిప్యూటీ కమిషనర్ సావిత్రి నుంచి అన్ని లే ఔట్లలోని నిర్మాణ పనులపై ఆరాతీశారు. అలాగే మెప్మా విభాగము వారితో పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో ఎంపికైన లబ్దిదారులు ఇంకా ఎస్‌హెచ్‌జి స్వయం సహాయక సంఘాలలో లేని వారు ఎంత మ ంది ఉన్నారని, ఎస్‌హెచ్‌జి అకౌంట్ ఎన్ని తెరిచారని, అలాగే ఇల్లు పూర్తి అయ్యి స్లాట్ లెవెల్, లింటల్ లెవెల్ పూర్తి అఇయన వారు 35వేలు ఎంత మంది కట్టారు అన్న విషయాలపై ఆరాతీశారు. తదుపరి కురుగుంట లే ఔట్‌లో నిర్మాణ పనులు ప్రత్యక్షంగా పరిశీలిస్తూ హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎనిమిటీ కార్యదర్శిలతో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులపై పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సావిత్రి, ఆర్‌డిటి సంస్థవారు, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఆమెనిటీస్ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంకు ప్రజలు కరువు


జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి

**మడకశిర టౌన్, జులై 12 ప్రభాతవార్త**

మడకశిర మండల పరిధిలోని కె.గుండుమల గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి 5 మండలాల నుంచి ఎంపిపి, జడ్పిటిసి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, వాలెంటీర్లు సచివాలయ కన్వీనర్ను వెళ్లారు. గుండుమల గ్రామంలో ప్రజలు ఒకరు కూడా ఈ కార్యక్రమానికి హ్యాజరు కాలేదని బయట గ్రామల నుంచి ఈ కార్యక్రమానికి హాజరయ్యారని గ్రామ ప్రజలు తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామికి గుండుమల గ్రామంలో ప్రజల నుంచి స్పందించి పొందలేకపోయారు. జగనన్న సురక్ష పథకం కార్యక్రమంకు ప్రజలు ఎవరు రాకపోవడంతో ఈ కార్యక్రమాన్ని మమా అనిపించి వచ్చేశారు.

## ఎక్కడున్నా మా వాళ్లను కాపాడుకుంటా

- పార్టీలో అందరూ జగన్ వర్గమే - ఎంఎల్‌సి ఇక్బాల్


తన వర్గీయులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇక్బాల్

**హిందూపురం, జూలై 12 ప్రభాతవార్త**

నేను హైదరాబాద్‌లో వున్నా కర్నూల్‌లో వున్నా మా నాయకులు, కార్యకర్తలను కాపాడుకుంటానని ఎంఎల్‌సి ఇక్బాల్ పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా ఇక్బాల్ స్థానంలో కొత్తగా దీపికావేణను ఆ పార్టీ అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎంఎల్‌సి హిందూపురంకు రాగా ఆ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ హిందూపురంలో రానున్న రోజుల్లో వైసిపిలో గ్రూపులు అనేవి వుండవని జోస్యం చెప్పారు. అందరూ జగన్ గ్రూపు మాత్రమేనని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున నామినేషన్ వేసేందుకు కూడా బాలకృష్ణ భయపడేలా పార్టీ పటిష్టమవుతుందన్నారు. గ్రూపులు లేకుండా ఏకతాటిపై అందరూ ఇక్కడ పనిచేసేలా తాను కృషిచేస్తానని చెప్పి తను హిందూపురంకు దూరం కానని ఇక్కడ అందుబాటులోనే వుంటానని పరోక్షంగా పార్టీ క్యాడర్‌కు సంకేతాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు అయూబ్‌ఖాన్, రోషన్ అలీ, వాల్మీకి లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే నా లక్ష్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**ధర్మవరం,జూలై 12,ప్రభాతవార్త:**

నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వె ంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని 52 పనులను ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే స్వగృహం నుండి బైక్ ర్యాలీతో నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు. అనంతరం తొలుత గుడ్శెట్టి కొట్టాలలో భూమి పూజ శాలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి బోకే ఇచ్చి స్వాగతం పలికారు. మొత్తం 30 చోట్ల 53 పనులకు భూమి పూజతో పాటు శిలాఫలకాన్ని ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్ల యేత కూడా ప్రారంభింపజేశారు. అన్ని చోట్ల కౌన్సిలర్లు గజమాలతో ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ నేడు వైసీపీ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని, ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గాన్ని కూడా అనేక రకాలుగా నిధులు ఇచ్చి అభివృద్ధికి పాటుపడడం నిజంగా సంతోషదాయకమని, ఇందుకు తాను సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. మొత్తం 53 పనులకు 10కోట్ల 42 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ ఇతర పనులను చేపట్టడం జరుగుతుందని, ఈ పనులన్నీ కూడా రెండు నెలల లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు వారు తెలియజేశారు. ధర్మవరంలో 26 వేల ఇళ్లకు తాను పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ధర్మవరాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తానని వారు హామీ ఇచ్చారు. సచివాలయ వ్యవస్థలో ప్రజలందరికీ న్యాయం జరుగుతోందని, ఆయా వార్డు ప్రజలు ఆయా కౌన్సిలర్లకు సమస్యలు తెలిపితే పరిష్కరించే దిశలో తాను పాటుపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, కాబోయే వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్లు చంద్రమోరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పేనుజురీ నాగరాజు, గోరకాటి పురుషోత్తంరెడ్డి, కుండా చౌదయ్య, కేతా లోకేష్, నీలూరి వెంకటరాముడు, తీర్థాల స్వర్ణలత, కో అప్షన్ సభ్యులు, మున్సిపల్ సత్య నారాయణ, డీఈలు వన్నూరప్ప, కృష్ణారావు, సుధారాణి, ఏఈలు ప్రతాప్, హరీష్, కళావలి, శిరీష, నాయకులు కేశవరెడ్డి, ఉడుముల రామచంద్ర, బాలిరెడ్డి, తీర్థాల రమణ, సుభాన్, భాషా, కాంట్రాక్టర్లు కేశవరెడ్డి, రమేష్ బాబు, రామయ్య, వలి, ఇనాయతుల్ల తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత సీఎం జగన్‌దే

- ఎమ్మెల్సీ మంగమ్మ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మంగమ్మ

**అనంతపురం సిటీ, జులై 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అణగారిన వర్గాలకు పెద్దపీటవేస్తూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యత కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని ఎమ్మెల్సీ మంగమ్మ పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ మంగమ్మ, బిసి విభాగం డివిజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్ ఇటీవల వైసీపీలో చేరిన పోతుల నాగరాజు, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. రాజ్యాధికారం బడుగు బలహీన వర్గాలకు అందిస్తుండటమే కాకుండా మహిళలకు పెద్ద పీట వేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిసిల సాధికారత ముఖ్యమంత్రితోనే సాధ్యమవుతోదన్నారు. జ్యోతిరావు పూలే, డా.బిఆర్. అంబేద్కర్ భావాజాలంతో సీఎం జగన్ నడుస్తున్నారన్నారు. బిసి అధ్యాయన కమిటీని ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసి ఆ కమిటీ నివేదిక మేరకు వైసీపీ అధికారంలోకి రాగానే బిసిలకు అన్ని పదవుల్లోను ప్రాధాన్యత కల్పిస్తున్నారని గుర్తు చేశారు. బిసి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక న్యాయ నిర్మాతగా, గతానికి భిన్నంగా సామాజిక న్యాయాన్ని అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. ప్రతి పక్షాలు మాట్లాడేందుకు ఏమీ లేక జనాలను రెచ్చగట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అనంతపురం అర్బన్‌లో సైతం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతితో పాటు నగరాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మనకోసం మంచి చేస్తున్న ముఖ్యమంత్రికి మనమంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పోతుల నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎన్నో ఏళ్లుగా సామాజిక, బిసి ఉద్యమాలు, పోరాటాలు చేశానన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయ పరిస్థితులను తీసుకురావాలన్న భావనతో ఎమ్మెల్సీగా రెండుసార్లు, పోటీ చేశానన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని ఏర్పాటు చేయడం సాధ్యం కాదని భావించి ప్రస్తుతం ఉన్న వైసీపీ, టీడీపీ పార్టీలలో ఏదో ఒక పార్టీలో చేరే అంశంలో విజన్ ఉన్న నాయకుడుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుట్రలకు కేరాఫ్‌గా చంద్రబాబు నాయుడులు కనిపించారని, సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్న వైసీపీ విధానాలు నచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరానన్నారు. ప్రధానంగా విద్యా, వైద్య రంగాల బలోపేతాలతోపాటు గ్రామ సచివాలయాల ద్వారా గ్రామీణుల చెంతకే సేవలు అందించడం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అండగానిలవడం, చట్టసభల్లో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం వంటి అంశలు వైసీపీలో చేరేందుకు దోహదపడ్డాయన్నారు. రానున్న రోజుల్లో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ జడ్జి కిష్టప్ప ఆధ్వర్యంలో పోతుల నాగరాజును ఘనంగా సత్కరించారు. సమావేశంలో వైసీపీనేతలు బోయ రాజారామ్, ధనుంజయ యాదవ్, లింగాల రమేష్, కార్పోరేటర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


బిసి రమేష్‌గౌడ్‌ను సత్కరిస్తున్న వైసీపీ నాయకులు

## అంత్యక్రియలకు హాజరైన టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

**తనకల్లు, జూలై 12, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గోవిందువారిపల్లికి చెందిన టిడిపి పార్టీ నాయకుడు క్లస్టర్ ఇన్‌చార్జ్ పిజి మల్లికార్జున తల్లి అయిన పిజి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ ఆమెకు టిడిపి పార్టీ అయినా, చంద్రబాబునాయుడు అయినా ఎంతోప్రేమ, అభిమానం అని ఈ రోజు ఆ మహాతల్లి మన మద్యన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులను ఓదార్చి మీకు నేను అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. కందికుంట తో పాటు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న కందికుంట వెంకటప్రసాద్


నారా లోకేష్‌తో జెసి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌వి రవీంద్రారెడ్డిలు

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జూలై 12 ప్రభాతవార్త**

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం పార్నపల్లిలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌వి రవీంద్రారెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాడిప త్రిలో జరుగుతున్న పరిణామాల గురించి వివరించారు. మంగళవారం చింబిలి రమణ మరికొంత మందిపై జరిగిన దాడిని వివరించారు. ఉద్యోగులు ప్రభుత్వ ఒత్తిళ్లకు గురవుతున్నారని నారా లోకేష్‌కు తెలియచేశారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ సమస్యలకు ఫుల్‌స్టాఫ్ పెడతానని జె.సి ప్రభాకర్‌రెడ్డికి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.